# <u>ఇన్‌ఫార్మల్ నోట్</u>

తేది.14-02-2017

## <u>చైన్ స్నాచర్‌ను అదుపులోనికి తీసుకున్న ట్రాఫిక్ సిబ్బంది.</u>

ది.14.02.2017న మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొందరు మహిళలు సర్వీస్ ఆటోకోసం బెంజిసర్కిల్ పెట్రోల్ బంక్ సమీపంలో వేచి ఉండగా ఒక వ్యక్తి (సుమారు 30 సంవత్సరాల వయస్సు) సాధారణ ప్రయాణికుని లాగా వారి ప్రక్కన నిలబడి అదునుచూసుకుని వారిలోని ఒక మహిళ మెడలోని బంగారు నానుతాడును లాక్కోని పారిపోవడానికి ప్రయత్నించాడు.

వెంటనే సదరు మహిళ దొంగా దొంగా అని అరవగానే బెంజిసర్కిల్ వద్ద డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ 672 శ్రీ జె.ఇమ్మాన్యుల్ మరియు హోంగార్డు 455 శ్రీ రఘులు అప్రమత్తమై గొలుసు దొంగను వెంబడించారు. కొంతదూరం వెంటాడి గొలుసుదొంగను ట్రెండ్‌సెట్ మాల్ సమీపంలో పట్టుకోవడం జరిగింది. ఎంతోచాకచక్యంగా స్పందించి, మంచి సమయస్ఫూర్తితో దొంగను పట్టుకున్న ట్రాఫిక్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

ఆ ప్రదేశంలో పోలీసులు ఉండటం, మహిళ అరుపులకు వెంటనే అప్రమత్తమై దొంగను పట్టుకున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇటువంటి సంఘటనలు జరిగిన వెంటనే స్పందిస్తే చాలా వరకు నేరాలను అరికట్టవచ్చు.

ఈ సందర్భంగా ప్రజలందరూ పోలీసులకు సహకరించి మీ సమీపంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు లేదా దొంగతనాలు జరిగినా లేదా అనుమానితులెవ్వరైనా మీ చుట్టుప్రక్కల ఉన్నా వెంటనే డయల్ 100 లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేసిన పోలీసులు తక్షణమే స్పందించి నేరాలు జరగకుండా అరికట్టవచ్చు. ప్రజల సహకారంతో పోలీసులు ఎన్నో క్లిష్టతరమైన కేసులను చేదించడం జరిగింది. అదేవిధంగా ప్రజల తమ సహకారాన్ని అందించవల్సిందిగా కోరుతున్నాము. వీటి వలన ప్రజల సహకారంతో పోలీసులు ప్రజలకు మరీన్ని సేవలను అందించే అవకాశం ఉంటుంది.

---xx---